వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 29 డిసెంబర్ 2022

వాహనంతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఇద్దరు తమిళ స్మగ్లర్లు అరెస్టు- కేసు నమోదు

పీలేరు, డిసెంబరు 28 ప్రభాతవార్తః

పీలేరు అటవీశాఖ పరిధిలో ఫారెస్టు రేంజర్ వెంకటరమణకు అందిన రహస్య సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పట్టంలోని చిత్తూరు రోడ్డు మార్గంలోని ఎంజేఆర్ కళాశాల వద్ద వాహనాలను తనికీలు చేపట్టారు. తనిఖీల్లో అశోక్ లైలాండ్ వాహనం ఆపగా డ్రైవరు వాహనం ఆపి డ్రైవరు పరారైయ్యారు. వాహనం తనికీచేయగా అందులో 16 ఎర్రచందనం దుంగలు తరలిస్తుండడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరు తమిళనాడు తిరువన్నామలైకు చెందిన ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసినట్లు ఎఫ్ఆర్ఓ వెంకటరమణ తెలిపారు. వాహనంతో సహా 16 ఎర్రచందనం దుంగలు విలువ సుమారు రూ.25లక్షలు ఉంటుందన్నారు. ఈదాడుల్లో ఎఫ్బీఓ ప్రతాప్, ప్రొటెక్షన్ వాచర్లు దేవేంద్ర, ప్రభుతేజ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాదిహామి పనులను తనిఖీ చేసిన రాష్ట్ర కమిటీ బృందం

వివికండ్రికలో ఉపాదిహామి సిబ్బందితో మాట్లాడుతున్న రాష్ట్ర సమితి

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 28 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని ఉపాదిహామి సిబ్బంది పనితీరును రాష్ట్ర కమిటి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డిపల్లె, వివికండ్రిక, పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఉపాదిహామి పనులను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఎటువంటి అవాంతరాలు జరగకుండా ఉత్తమంగా పనులు చేపట్టినట్లు ఆ బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎపిఓ కోటపాటి ఉమామహేశ్వర్‌రావు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మేట్‌లు తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణ లక్ష్యాన్ని నిర్ధిష్ట ప్రణాళికతో పురోగతి సాధించాలి

స్టేజ్ కన్వర్షన్స్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి - రిజిస్ట్రేషన్స్‌పై ప్రత్యే శ్రద్ధ చూపాలి : కలెక్టర్ విజయరామరాజు

కడప కార్పొరేషన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా జగనన్న గృహ నిర్మాణ పథకం, ప్రాధాన్యత భవన నిర్మాణ పనుల ప్రక్రియను వేగవంతంగా, యుద్ధప్రాతిపదికన చేసి.. లక్ష్యాన్ని అధిగమించాలని కలెక్టర్ వి. విజయ్ రామ రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సభాభవన్ లో జరిగిన గృహనిర్మాణ శాఖ సమీక్షా సమావేశంలో.. జగనన్న కాలనీలు, ప్రయారిటీ బిల్డింగుల నిర్మాణ పురోగతి, మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటీఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్ తో పాటు.. అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి తదితర అంశాలు, ఎజెండాలపై.. మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులు, హౌసింగ్ ఇంజినీర్ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ తో కలసి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు నేరుగా సమీక్షించారు.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్, హౌసింగ్ పిడి కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు మాట్లాడుతూ....గృహ నిర్మాణ, రిజిస్ట్రేషన్, గ్రౌండింగ్ పై ప్రత్యేక శ్రద్ధ చూపి పూర్తి చేయాలని అన్నారు. తప్పక జియో ట్యాగింగ్ ఎప్పటికప్పుడు చేయాలని అలాగే వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేసి చూపాలన్నారు. గృహ నిర్మాణాల లక్ష్య సాధన కోసం మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించి.. ప్రతి రోజు ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. సంక్షేమ పథకాలు.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా.. ప్రతి అధికారి నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా.. మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. గ్రౌండింగ్, మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పనులను లక్ష్యం మేరకు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, అలసత్వం వహించే అధికారులపై.. చర్యలు తప్పవన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు సదుపాయాలను సమకూర్చాలన్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపిస్తూ.. ప్రతి అంశాన్ని ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రాధాన్యతా భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తి చేయాలన్నారు. ప్రయారిటీ బిల్డింగ్స్ కు సంబంధించి.. పురోగతిలో వెనకబాటులో ఉన్న, ఇప్పటికీ బేస్ మెంట్ కూడా జరగని గ్రామాల్లో.. పంచాయితీరాజ్ శాఖ డీఈలు, ఈఈలు, ఏఈలు ఎం.ఎన్.ఓ.లు ఆయా గ్రామాల్లో జరుగుతున్న గృహనిర్మాణ పనులను అక్కడే బస చేసి నిర్మాణ దశలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, వెంకట రమణ, శ్రీనివాసులు, వెంకటేష్ లు, హౌసింగ్ పిడి కృష్ణయ్యతో పాటు.. అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

కాలనీలో ఇండ్ల నిర్మాణాలు ముమ్మరం చేయాలి

లక్ష్యం మేరకు పూర్తి చేయకుంటే చర్యలు తప్పవు

సమీక్ష సమావేశంలో కలెక్టర్ పిఎస్.గిరీషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, హాజరైన ఉద్యోగులు

మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

జగనన్న కాలనీల్లో ఇండ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా జరగాలని, ప్రభుత్వ లక్ష్యం మేరకు పూర్తి చేయకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. బుధవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో మదనపల్లె అర్బన్, రూరల్‌కు సంబంధించి జగనన్న కాలనీల్లో ఇండ్ల నిర్మాణాల పురోగతిపై ఎమ్మెల్యే నవాజ్‌బాషాతో కలసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికి ఇండ్లు పథకంలో పేదల సొంతింటి కళను సహకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కొత్తగా మంజూరైన ఇండ్లను వెంటనే ప్రారంభించాలన్నారు. ఆర్‌సి స్టేజ్‌లో ఉన్న ఇండ్లను పూర్తి చేయాలన్నారు. సచివాలయం వారీగా కేటాయించిన లక్ష్యాలను చేరుకునేలా పనిచేయాలన్నారు. ఇండ్ల నిర్మాణలు పురోగతి ఉండాలన్నారు. అర్బన్, రూరల్‌లో 7357ఇండ్లు మంజూరైతే వీటిలో 5942 ఇండ్లు రిజిస్ట్రేషన్ చేశారని ఇంకా 549ఇండ్లు ప్రారంభం కాలేదన్నారు. బిబిఎల్ కింద 893, బిఎల్ కింద 3178, ఆర్ఎల్ కింద 492, ఆర్‌సిలో 341 ఉన్నాయన్నారు. మున్సిపాలిటి పరిధిలో 1805ఇండ్లు కొత్తగా మంజూరు అయ్యాయన్నారు. వాలంటీర్లతో సచివాలయ ఉద్యోగులు లబ్దిదారుల ఇంటికి వెళ్ళి వారికి అవగాహన కల్పించి ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, డిఈ రామస్వామిరెడ్డి, ఏఈలు దీనదయాల్, ఈశ్వర్‌రెడ్డి, ఎంపిడిఓ తాజ్‌మస్రూన్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో కలెక్టర్ సమీక్ష :

జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఎమ్మెల్యే నవాజ్‌బాషాతో కలసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి అభివృద్ధి పనులపై చర్చించారు. రోగులకు అందుతున్న చికిత్సల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ మురళి, డిఎం అండ్‌హెచ్ఓ కొండయ్య, సూపరిండెంట్ కె.ఆంజినేయులు, డిసిఎస్‌హెచ్ డాక్టర్ చంద్రశేఖర్, కమీషనర్ ప్రమీళ, వైద్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో వైసీపీ ప్రభుత్వం ఘోర వైఫల్యం

టీడీపీ యువనేత రితీష్ రెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ యువనేత రితీష్ రెడ్డి.

గోపవరం, డిసెంబరు 28 ప్రభాతవార్త :

మూడున్నర సంవత్సరాల వైకాపా పాలనలో ప్రజలు అనేక రకాల సమస్యలతో సమతమతమవుతున్నారని, వాటిని పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలుగుదేశం పార్టీ యువనేత రితీష్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. బుధవారం సాయంత్రం పి.పి.కుంట, చిన్న పి.పి.కుంట పరిధిలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి వివిధ సమస్యలపై పెద్ద ఎత్తున వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువనేత రితీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో వైకాపా నాయకులు ఇచ్చిన ఆర్భాటపు హామీలకు ప్రజలు నమ్మి ఒక్క అవకాశం ఇచ్చారని, కానీ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గోపవరం మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా జగన్ పాలన

కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఆదర్శంగా సీఎం జగన్ పాలన సాగుతోందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష అధ్యక్షతన జరిగిన రాయచోటి మున్సిపాలిటీ వార్డు సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చెయ్యని విధంగా సీఎం జగన్ సంక్షేమ విప్లవం తెచ్చి సంక్షేమ సారధిగా కొనసాగుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో నుంచి దిగిపోయేసరికి రాష్ట్రంలో 39 లక్షల పెన్షన్లు మాత్రమే పంపిణీ అయ్యేవని ,ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో 67.50 లక్షల పెన్షన్లు పంపిణీ జరుగుచున్నాయని, దీన్నిబట్టి చూస్తే దాదాపుగా ఈ ప్రభుత్వం పెన్షన్లను రెట్టింపు చేసిందన్నారు.ఒక రాయచోటి నియోజక వర్గంలోనే 44వేల పెన్షన్లు అందుతున్నాయని, మున్సిపాలిటీలో 8 వేల పెన్షన్లు పంపిణీ అవుచున్నాయన్నారు. వచ్చే జనవరి నుంచి రూ. 2750 పెన్షన్ అందనుందన్నారు.పెన్షన్లపై ఎటువంటి సందేహాలు ఏఒక్కరూ పెట్టుకోవద్దని,ఏ ఒక్క పెన్షన్ పోదన్నారు. ఒకటవ తేదీనుంచి జరిగే పెన్షన్ వారోత్సవాలును విజయవంతం చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ సిపి నియోజక వర్గ పరిశీల కులు కరీముల్లా, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లాఖాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెన్నూరు అన్వర్ బాష, యువజన విభాగాపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి, బేపారి మహమ్మద్ ఖాన్, సుగవాసి శ్యామ్ తదితరులు వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం చేపడుతున్న పథకాలును వివులంగా వివరించారు.

రాయచోటి రూరల్ మండల గ్రామ సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలబ్ది అందిందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన రాయచోటి రూరల్ మండలంలోని గ్రామ సచివాలయాల కన్వీనర్లు, గ్రామ వాలంటీర్ల సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ , 108,104, ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాలుతో పాటు మన రాయచోటి ప్రాంతానికి వెలిగల్లు, శ్రీనివాసపురం రిజర్వాయర్, జరికోన ప్రాజెక్టుల నిర్మాణాలు, పట్టణంలో రింగ్ రోడ్డు, శాశ్వత త్రాగునీటి సౌకర్యం పథకాల పనులు గుర్తుకు వస్తాయని, సీఎం జగన్ మూడన్నరేళ్ల పాలనా కాలంలోనే సచివాలయ, వాలంటరీ వ్యవస్థలు, జగనన్న అమ్మఒడి, నాడు నేడు తదితర పథకాలుతో పాటు రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం ,తదితర అభివృద్ధి పనులు గుర్తుకువస్తాయని, అదే పదిహేనేళ్ల చంద్రబాబు పాలనలో శాశ్వతంగా చెప్పుకునే అభివృద్ధి పథకం ఒక్కటి కూడా లేదన్నారు.ముఖ్యమంత్రి జగన్,ఎంపీ మిథున్ రెడ్డిల కృషి ,ప్రజలందరి సహకారంతో మరో మూడు నాలుగేళ్లలో రాయచోటి ముఖచిత్రం మారబోతోందన్నారు.జెడ్ పి టిసి వెంకటేశ్వర రెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు తిరుపాల్ నాయుడులు ప్రభుత్వ పథకాలును తెలియచేశారు.

భూ కబ్జాలకు నిలయం రాయచోటి

-దోచుకోవడం దాచుకోవడం వైసిపి లక్ష్యం

-మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి ధ్వజం

రాయచోటి టౌన్.డిసెంబర్ 28 ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గంలో వైసిపి నాయకులు ఇష్టారాజ్యంగా భూ కబ్జాలు చేశారని వైసిపి నాయకులు దోచుకోవడం దాచుకోవడం లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నారని ప్రభుత్వం భూ కబ్జాలపై సమగ్రమైన దర్యాప్తు చేసే దమ్ము ధైర్యం ఉందా అని రాయచోటి నియోజకవర్గ టీడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుదవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన భూ కబ్జాలపై అధికార పార్టీ నాయకులకు తెలియకుండా జరిగే ప్రశ్న లేదన్నారు. కార్యకర్తలకు అంత దమ్ము ధైర్యం ఎక్కడదన్నారు. తెరవెనుక పెద్దలు ఉన్నారని తెలిపారు. సబ్ రిజిస్టర్ అధకార పార్టీకి భయపడి రిజిస్టర్ చేయడం దారుణమన్నారు. రాయచోటి నియోజవకర్గంలోని ఆరు మండలాల్లో భూ కబ్జాలపై సమగ్రమైన దర్యాప్తు చేసే దమ్ము ధైర్యం అధికారులకు కూడా లేదన్నారు. ప్రభుత్వం మద్యం షాపుల నుంచి ఆఫ్‌లైన్‌లో వ్యాపారం చేసి ప్రభుత్వానికి డబ్బు చెందకుండా నాయకులకు చెందుతుందని దీంతో ఎంత వ్యాపారం జరిగింది తెలియదన్నారు. శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం అన్నారు. అయితే పుస్తకంలో ఏముంది అనేది చదివితే తెలుస్తుందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు వాలంటీర్‌లు భారీగా అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ భూములు రిజిస్టర్ చేసుకుని స్టేజ్‌కు వెళ్లారని రమేష్‌కుమార్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం జనాకర్షణ పథకాలను చేపట్టి శాశ్వత పథకాలను గాలికొదిలిందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క చాన్స్ అంటే ప్రజలు ఇచ్చారని అయితే అది ఆఖరి ఛాన్స్‌గా మారిందని రమేష్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. అనేక పన్నులు విధించి ప్రజలు వెన్ను విరిచారని, ఏ గ్రామానికి వెళ్లినా వైసిపి పై వ్యతిరేఖత అధికంగా వస్తోందన్నారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధిక మెజార్టీతో వస్తుందని నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలుస్తాడని ఆయన అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో భూములకు సంబందించిన జాబితాలను నోటీస్ బోర్డులో పెట్టామని శాసనసభ్యుడు శ్రీకాంత్‌రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. అక్కడ ఎలాంటి నోటీస్‌లు లేవని ఒక వేళ ఉంటే పత్రికలకు విడుదల చేయాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్యాషియర్ మృతి

రాజంపేట అర్బన్, డిసెంబరు 28 ప్రభాతవార్త

మండలంలోని వరదయ్యగారిపల్లె గ్రామానికి చెందిన కామినేని చెంగల్ రాయుడు మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. రాజంపేటలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో క్యాషియర్‌గా పనిచేసే చెంగల్‌రాయుడు డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మరణించారు. అయితే రాత్రి 9 గంటల వరకు కూడ రాకపోవడంతో పలుమార్లు చెంగల్‌రాయుడు మొబైల్‌కు కాల్ చేశారు. ఫోన్ ఎత్తకపోవడంతో బ్యాంకుకు చేశారు. సిబ్బందిని కూడ విచారించారు. విధులను ముగించుకొని వెళ్లినట్లు వారు కుటుంబ సభ్యులకు తెలిపారు. వరదయ్యగారిపల్లె రోడ్డులో ఉన్న ఓ కాజీవే వద్ద ప్రమాదానికి గురై పక్కనే ఉన్న చెయ్యేరు కాలువలో పడిపోవడంతో రాత్రివేళ ఎవరు గుర్తించలేదు. బుధవారం ఉదయం అటు వెళుతున్న ఓ ట్రాక్టర్ డ్రైవర్ చూసి సమాచారం అందించడంతో ప్రమాదం విషయం తెలిసింది. ఈ మేరకు చెంగల్‌రాయుడు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మన్నూరు ఎస్ఐ బత్స వత్సలం తెలిపారు.

విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు : ఎమ్మెల్యే

ఓబులవారిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతో పాటు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీతో ముందుకు సాగుతున్న భవితవ్యం గురించి రాష్ట్ర యువ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఓబులవారిపల్లె జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి విద్యకు ఇవ్వని ప్రాధాన్యత జగనన్న ప్రభుత్వం చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని ముందు చూపుతో టెక్నాలజీ మొట్ట మొదటగానే దేశంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన సేవలను కొనియాడారు. అంతే కాకుండా ప్రజా సంక్షేమానికి, రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేకూరేలా పాలన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ ప్రచార ప్రధాన కార్యదర్శి సీడీ నాగేంద్ర, వైసీపీ నాయకులు ముక్కా మధుసూదన్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, నూకా జయపాల్‌రెడ్డి, తహసీల్దార్ పీర్‌మున్నీ ఎండీవో విజయారావు, అన్ని శాఖల అధికారులు, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హత్యకు గురైన యువకుడి తల లభ్యం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

హత్యకు గురైన యువకుడి తల నిమ్మనవల్లె మండలంలో లభించింది. తల ను స్వాధీనం చేసుకొన్న పోలీసులు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. సోమవారం రాత్రి రమేష్ అలియాస్ రాజు బెంగ ళూరు రోడ్డులోని మామిడి తోపులో హత్యకు గురైన విషయం తెలిసిందే. రమేష్ ను హత్య చేసిన ప్రత్యర్థులు అతని తలను నరికి తీసుకెళ్ళి పోయారు. మొండెం ను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రూరల్ సిఐ సత్య నారాయణ సంఘటనా స్థలంను పరిశీలించి కేసు నమోదు చేశారు. హతుడి తల లేకపోవడంతో తల కోసం పోలీసులు వివిధ చోట్ల గాలింపులు చేపట్టారు. ప్రధాన నిందితులు సుఫారీ ఇచ్చి రమేష్‌ను హత్య చేయించినట్లు పోలీసులు ప్రాథమికం గా నిర్ధారణకు వచ్చారు. మహిళను ఎరగా వేసి అతనిని అక్కడికి రప్పించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళను కూడా పోలీసులు అదుపులోకి తీసు కొని విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాన నిందితులుగా భావిస్తున్న శ్రీనివా సులు, చిన్నమల్లయ్యలు వారి పొలం విక్రయించి ఆ డబ్బులను వీరి సమీప బంధువుకు సుపారీగా ఇచ్చి రమేష్‌ను హత్యచేయించినట్లు తెలుస్తోంది. నింది తుడు ముందుగా మహిళను, రమేష్‌కు పరిచయం చేసి ఆమె ద్వారా హత్యకు పథకం వేసినట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి మహిళను మామాడితోపు వద్దకు తీసుకెళ్ళి ఆమె ద్వారా రమేష్‌కు ఫోన్ చేయించి సంఘటనా స్థలానికి పిలిపించి హత్య చేసినట్లు సమాచారం. రమేష్ తల నరికి అతని బట్టల్లోనే తీసుకెళ్ళి నిమ్మనపల్లె చెరువు వద్ద కాల్చి పడేవేశారు. బుధవారం ఉద యం నిమ్మనపల్లె మండలం కందుకూరు చెరువు వద్ద ఓ తల ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీ సులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకొన్న తాలూ కా సిఐ సత్యనారా యణ తన బృందంతో అక్కడికి చేరుకొని తలను స్వాధీనం చేసుకొన్నారు. హత్య కేసుకు సంబంధించి పలువురిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేస్తు న్నారు. ప్రధాన నిందితులు పరారీలో ఉండడంతో వారి కోసం పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలతో గాలింపులు చేస్తున్నారు. త్వరలోనే నిందితులను అదుపు లోకి తీసుకుంటామని తాలూకా సిఐ తెలిపారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి -డీఈవో

సంబేపల్లి.డిసెంబర్ 28 ప్రభాతవార్త

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో రాఘవరెడ్డి కోరారు. బుదవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ విద్యార్తులు బంగారు భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంటిదన్నారు. లక్ష్య సాధన కోసం పట్టుదల, అంకితభావంతో బాగా చదవాలన్నారు. పరీక్షలో చూచి రాతలు ఉండవని, అత్యంత పగడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రథమ స్థానంలో ఉంచేందుకు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్‌లు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. నూతన ప్రశ్నా పత్రంపై ప్రతి విద్యార్థికి అవగాహన పెంచాలని, అలా పెంచినప్పుడే విద్యార్థి పరీక్ష విధానానికి అనుగుణంగా విద్యాభ్యాసం సాగిస్తాడన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సకాలంలో ఉపాధ్యాయులందరూ సిలబస్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, సైన్స్ ఆఫీసర్ మార్లఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని రంగాల ప్రజలనూ మోసగించిన సీఎం జగన్

పులివెందుల రూరల్, డిసెంబరు 28, ప్రభాతవార్త :

రాష్ట్రంలో అన్ని రంగాల ప్రజలనూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మోసగించారని ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. బుధవారం లింగాల మండలంలోని ఇప్పట్లల

వినియోగదారుల హక్కులను పరిరక్షించుకుందాం

వాల్మీకిపురం, డిసెంబరు 28 ప్రభాతవార్తః

వినియోగదారుల హక్కులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కష్ణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక కళాశాల ఆవరణంలో వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సదస్సు నిర్వహించి వినియోగదారుల హక్కుల పై అవగాహన కల్పించారు. సదస్సును ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో వినియోగదారులు సర్వత్ర దోపిడీకి గురవుతున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే వినియోగదారుల హక్కులపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. వినియోగదారులు వ్యాపారస్తుల నుంచి మోసపోయిన సైబర్ నేరగాళ్లు చేతుల్లో మోసపోయిన కన్యూమర్ పోరాటాలను ఆశ్రయించి న్యాయం పొందవచ్చు నన్నా రు. విద్యార్థులకు వినియోగదారుల హక్కులకు సంబంధించి పోటీ పరీక్షలు నిర్వ హించి గెలుపొందిన విద్యార్తులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సుదర్శన్,

వైకుంఠ ఏకాదశి, ద్వాదశి వేడుకలు

వాల్మీకిపురం, డిసెంబరు 28 ప్రభాతవార్తః

తితిదే ఆధ్వర్యంలోని స్థానిక శ్రీపట్టాభి రామాలయంలో జనవరి రెండవ తేదీన వైకుంఠ ఏకాదశి, ద్వాదశి వేడుకలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి కి బుధవారం తితిదే అధికారులు ఆహ్వానపత్రిక అందించారు. అనంతరం వైకుంఠ ఏకాదశి వేడుకల ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న దష్ట్యా వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో తితిదే, తిరుచానూరు ఉప కార్యనిర్వహణ అధికారి వరలక్ష్మీ, పర్యవేక్షణాధికారి మునిచంగల్ రాయులు, స్థానిక అధికారి కష్ణమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు వేదపండితులు కష్ణస్వామి, బాషికాచార్యులు, తితిదే సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంకు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

వాల్మీకిపురం, డిసెంబరు 28 ప్రభాతవార్తః

స్థానిక డీసీసీబ్యాంకు బ్రాంచ్ ఆవరణంలో బుధవారం డీసీసీబీ ఉద్యోగస్తుల యూనియన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన క్యాలెండర్‌ను బ్యాంకు సిబ్బందితో కలిసి వైఎస్సార్ ట్రేడింగ్ డీసీసీ బ్యాంకు ఉద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఏజీఎం యోగేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తుల పరిరక్షణ కోసం యూనియన్లు పని చేస్తున్నా యన్నా రు. రైతుల అభివద్ధే ధ్యేయంగా డీసీసీ బ్యాంకు పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజరు ఎస్‌వి.రమణ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యపై ప్రభుత్వం ప్రత్యేకచొరవ : ఎమ్మెల్యే

నిమ్మనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

ప్రభుత్వం విద్యపై ప్రత్యేక చొరవ చూపుతోందని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థులకు చేపడుతున్న అమ్మఒడి, విద్యాదీవెన, విద్యార్థులకు బుక్కులతో పాటు బ్యాగులను పంపిణీ చేస్తోందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు 390 ట్యాబులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రమణారెడ్డి, ఎంపిపి నరసింహులు, ఆర్‌బికే ఛైర్మెన్ ప్రవీన్ కుమార్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్ నాయకులు దొరారెడ్డి, నరేంద్ర, మౌలా పాల్గొన్నారు.

రైతులకు న్యాయపరమైన నష్టపరిహారం చెల్లిస్తాం : ఆర్‌డిఓ

కురబలకోట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

కురబలకోట మండలంలో ఎన్‌హెచ్-42 హైవే రోడ్డుకు భూములు కోల్పోయే రైతులకు న్యాయపరమైన నష్టపరిహారం చెల్లిస్తామని మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్. మురళి అన్నారు. బుధవారం కురబలకోట ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన భూములు కోల్పోయే రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భూములు కోల్పోయే రైతులకు ఎకరాకు రూ.30,31లక్షలు చొప్పున అంగళ్ళులో రూ.30.32లక్షలు, తెట్టులో రూ.6.41లక్షలు ఎకరాకు చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు అభ్యంతరాలు ఉంటే తెలియ జేయవచ్చునన్నారు. సమావేశంలో తహశీల్దార్ భీమేశ్వర్ రావు, ఎంపిడిఓ దిలీఫ్ కుమార్, ఎంపిపి దస్తగిరిసాబ్, ఎన్‌హెచ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, కురబలకోట, అంగళ్ళు, తెట్టు గ్రామానికి చెందిన బాధిత రైతులు పాల్గొన్నారు.

ఉచితంగా 186 మందికి గుండె పరీక్షలు

కురబలకోట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అంగళ్ళు వద్ద ఉన్న ఆర్ఆర్ఎస్ కార్యాలయంలో ఉచిత గుండెవైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన రోగులకు 186మందికి పరీక్షలు డాక్టర్ గుండెవైద్య నిపునులు మంజునాథ్ వైద్యసేవలు అందించారు. వీరిల 11మందికి గుండెజబ్బులు ఉన్నట్లు వైద్యాధికారి పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద కోలార్‌లోని నారాయణ హృదయాలయలో శస్త్ర చికిత్సలు చేసేందుకు డాక్టర్ మంజునాథ్ రెఫర్ చేశారు. ఈ శిబిరంలో ఈసిజి, టూడిఏకో, బిపి, షుగర్ వంటి జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో బాస్ అధినేత పిటిఎం శివప్రసాద్, ఆర్ఆర్ఎస్ జయన్న, బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాలమోహన్, ఎరుకలప్ప, బండి సుధాకర్, బాలాజి నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

యువతరం వేగాన్ని అందిపుచ్చుకోవాలి

జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి బ్రహ్మయ్య

కడప వైద్య విభాగం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

కాలానుగుణంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో మార్పులు సంభవిస్తున్నాయి. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతోంది. ఈ నేపథ్యంలో యువతరం ఆ వేగాన్ని అందిపుచ్చుకొనేందుకు సంసిద్ధంగా ఉండాలని అప్పుడే జీవితంలో రాణించగలగు తారని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా.వల్లూరు బ్రహ్మయ్య యువతులకు దిశా నిర్దేశం చేశారు. బుధవారం నగరంలోని నిహార్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ అధ్యక్షతన ట్రైనింగ్ ఇన్ యూత్ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ దుర్గాప్రసాద్, జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గుణవేఖర్ నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి మణికంఠ మాట్లాడారు. కార్యక్రమంలో నిహార్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రతినిధులు ముజిద్, సుబ్బరామిరెడ్డి, యువతులు, ఎన్‌వైకే సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయండి : కలెక్టర్

రామసముద్రం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉండాల్సిన వయస్సుకు తక్కువ బరువు, తక్కువ ఎత్తు ఉన్న చిన్నారులను పర్యవేక్షణ చేయాలని మహిళా పోలీసులు, ఏఎన్ఎంలను కలెక్టర్ పిఎస్.గిరిషా ఆదేశించారు. బుధవారం మండలంలోని కాప్పల్లె, చెంబకూరు గ్రామ సచివాలయాలను జిల్లాకలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలోని సిబ్బంది హాజరుపట్టిక, ఉద్యోగుల రిజిష్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, ఎస్ఎల్ఏ గడువులోగా ప్రజాసమస్యల పరిష్కార చర్యల నివేదిక రికార్డులను పరిశీలించారు. ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ ఆరాతీశారు. కాప్పల్లి సచివాలయ పరిధిలో 152ఇండ్లు మంజూరు కాగా 51ఇండ్లు పూర్తి, బిఎల్ కింద 24, బిబిఎల్ కింద 29, ఆర్ఎల్ దశలో 22 ఉన్నా యన్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కార్డు ఇస్తున్నామని గ్రామస్థులందరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు. సచివాలయం ద్వారా రోజులో వీలైనన్ని ఎక్కువ సర్వీసులను సకాలంలో అందించాలన్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్, ఎంపిడిఓ, విద్యుత్ అధికారులు, మండల వైసిపి నాయకులు చెంబకూరు సర్పంచ్ జికే చంద్ర, కాపల్లె సర్పంచ్ తిప్పరాజు, గెవెన్న, మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, మండల వైస్ ఎంపిపి రమణారెడ్డి, డాక్టర్ ప్రకాష్, నందకిషోర్‌రెడ్డి, చంద్ర, ఉస్మాన్, షంషీర్ పాల్గొన్నారు.

బైజూస్ పాఠాలతో బంగారు భవిష్యత్తు : ఎమ్మెల్యే

కలికిరి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాను అభ్యసిస్తున్న విద్యార్థులకు బైజూస్ పాఠాలతో బంగారు భవిష్యత్తు సమకూరుతుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబులను బుధవారం ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుల కోసం సంస్కరణలు, సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యకోసం బైజూస్ పాఠాలతో కూడిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వంపంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఎంపిపి నూర్జాహన్, జడ్పిటిసి పద్మజలోకవర్ధన్, మండల వైసిపి సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, వైసిపి యువ నాయకులు వేంపల్లి బావాజి, జిల్లా వైసిపి ఎస్‌సిసెల్ కార్యదర్శి వి.హరి, ఎంపిడిఓ గంగయ్య, ఎంఈఓ రంగనాథ్‌రెడ్డి, కలికిరి పంచాయతీ ఈఓ ఉదయ్‌కుమార్, కలికిరి సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

బైజూస్ కంటెంట్‌తో మంచి జ్ఞానం

కురబలకోట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

బైజూస్ కంటెంట్‌తో అన్ని సబ్జెక్టుల్లో మంచి జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చునని తెట్టు సర్పంచ్ నులక మనోహర్‌రెడ్డి అన్నారు. కురబలకోట మండలం తెట్టు హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసి ట్యాబులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వబడులను బలోపేతానికి శ్రీకారం చుట్టారని అన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ సెక్రటరీ నవాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

కాశినాయన, డిసెంబరు 28 ప్రభాతవార్త :

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అందుకు తగ్గట్లుగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ట్యాబ్‌లను అందజేయడం జరిగిందని జడ్పీటీసి సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కోడిగుడ్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను జడ్పీటీసి సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్య పరంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి, షూస్, యూనిఫాంతో పాటు పౌష్టికాహారాన్ని కూడా అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండల ఉపాధ్యాయులు వెంకట సుబ్బయ్య, మండల విద్యా శాఖాధికారి రఘురాములు, కోడిగుడ్లపాడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సాంబశివా రెడ్డి, ఉపాధ్యాయ బృంధం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెప్పలిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

కమలాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పెద్ద చెప్పలి బీసీ కాలనీలో తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి జగన్‌రెడ్డి ప్రభుత్వంలో పెద్ద చెప్పలి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసు కున్నారు. పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరాలు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబరు 9261292612కి మిస్డ్‌కాల్ ఇవ్వమని రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి పుత్తా నరసింహారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పెద్దచెప్పలి వేణుగోపాల్‌రెడ్డి, వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లేష్ రాయల్, బీసీ నాయకుడు నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఆర్అండ్‌బీ రమణ, పెద్దచెప్పలి మాజీ ఎంపీటీసీ నరసింహులు, మైనార్టీ నాయకులు అనీఫ్‌ఖాన్, ఎస్సీ సెల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పొట్టోళ్ల చంద్రశేఖర్, నియోజకవర్గ ఎస్సీ యువత నాయకుడు నామాల రఘు, టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంటు కార్యదర్శి హుసేన్, ఐటీడీపీ కడప పార్లమెంటు ప్రధానకార్యదర్శి నరసింహా,చెన్నంరాజు, గోపాలంరాజు, చిన్నిరెడ్డి, పాల్గొన్నారు.

దమ్మనపల్లెలో గడప గడప కార్యక్రమం

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 28ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ గ్రామ పంచాయతీలోని గ్రామ సచివాయలం-4లోని దమ్మనపల్లె, చిత్తా నగర్‌లలో బుధవారం గడప గడప కార్యక్రమంలో భాగంగా నవరత్నాలులోని సంక్షేమ పథకాలు గురించి ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆర్ఐ సింధుజ, ఎంపిటిసి గురప్ప, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు, ఏఎస్ఐ నాగయ్య, ఎంపిటిసిలు, మాజీ వార్డు నెంబర్ బాబు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజల తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. బిటి కళాశాలలో బుధవారం ఆయన విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం మంచి అవకాశాలు కల్పిస్తోందన్నారు. పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు బైజూస్ కంటెంట్తో కూడిన ట్యాబ్లను ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, డివైఈఓ క్రిష్ణప్ప, ఎంఈఓ ప్రభా కర్‌రెడ్డి, వైసిపి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిప్పర్ స్కూటర్ ఢీ : వాలంటీర్‌కు తీవ్ర గాయాలు

రామాపురం.డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీ కాంపల్లి సమీపంలో బుదవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటర్‌ను టిప్పర్ ఢీకొనడంతో స్కూటర్‌లో ప్రయాణిస్తున్న వాలంటర్ చెంచయ్య ఆయన సోదరి జ్యోతిలకు తీవ్రగాయాలయినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీస్‌ల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం గోపగుడిపల్లి పంచాయతీ కాంపల్లి హరిజనవాడ చెందిన వాలంటీర్ చెంచయ్య ఆయన సోదరి జ్యోతిలు స్కూటర్‌ల గువ్వల చెరువుకు వస్తుండగా కాంపల్లి సమీపానికి రాగానే కడప వైపు నుంచి గోపగుడి పల్లికి వెళ్తున్న టిప్పర్ స్కూటర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో వారి ఇరువురికి కాళ్లు విరిగాయి. అటుగా వెళ్తున్న వైఎస్సార్‌సిపి రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బారెడ్డి 108కు ఫోన్ చేసి గాయపడిన వాళ్లను రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

సెయిల్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే వరకు పోరాటం

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

కడప వైద్య విభాగం, డిసెంబరు 28, ప్రభాతవార్త:

రాష్ట్ర విభజన హామీలో భాగంగా పార్లమెంటులో ఆమోదించిన జిల్లాలో ఉక్కు పరిశ్రమను సెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వరకు పోరాటం చేస్తామని వక్తలు పేర్కొన్నారు. వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఉక్కు సాధన ఐక్యవేదిక అధ్యక్షులు నారాయణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి 8 సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా విభజన హామీని అమలు చేయలేదన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్, సీపీఐ ఎంఎల్ నాయకులు డబ్ల్యూ రాము, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డా.శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, పీడీఎస్‌పీ అధ్యక్షులు గుర్రప్ప, బీసీ ఐక్యవేదిక జాతీయ నాయకులు అవ్వారు మల్లికార్జున, రాయలసీమ ఎస్సీ, ఎస్టీ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు జేవీ రమణ, లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు దేవర కృష్ణ, పాల్గొన్నారు.

దేశాన్ని పాలించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉంది : అల్లాబకస్

రాయచోటి.డిసెంబర్ 28 ప్రభాతవార్త

భారతదేశాన్ని పరిపాలించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని రాయచోటి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అల్లాబకస్ అన్నారు. రాయచోటి పట్టణ ం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీ య కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెల్గేట్ ఎస్ఎండి గౌస్ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న క్రిష్ణ, జఫరుల్లా, ఇర్ఫాన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవి బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో రాఘవరెడ్డి

రామాపురం.డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలను బుదవారం అన్నమయ్య జిల్లా డీఈవో రాఘవరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం 8వ తరగతి బాలికలకు సంబందించిన ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో జరగనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారంగా పౌష్టికాహారం విద్యార్థులకు అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రత్యేక అధికారిణి పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణాపై వాహనాల తనిఖీలు

రాయచోటి రూరల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మరకు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణా, నాటు సారా అక్రమ రవాణా అరికట్టేందుకు విస్తృతంగా వాహన తనిఖీలతో పాటు విజ ఎల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న పోలీసు అధి కారులు, సిబ్బంది అణువణువు తనిఖీలు నిర్వహించారు.

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన యస్ఐ మదుసూదన్‌రావు

ఒంటిమిట్టడి, సెప్టెంబర్25 ప్రభాతవార్త:

మండలంలోని మలకాట్‌పల్లిలో ఎంకెపి యూత్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం యస్ఐ మదుసూదన్‌రావు ప్రారంభించారు. ఈ పోటీ లలో ఒంటిమిట్ట, నందలూరు, సిద్దవటం, ఆట్లూరు మండలనికి చెందిన క్రీడా కారులు పాల్గోనవచ్చు. ఈ పోటీలలో గెలుపోందిన వారికి మొదటి బహుమతిగా ప్రముఖ కాంట్రాక్టర్ సిద్దవటం మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ముమ్మడి శ్రీదర్‌రెడ్డి 30,000రూపాయలు, రెండవ బహుమతిగావైకాపా నాయకుడు కూండ్ల ఒబుల్‌రెడ్డి 20,000 రూపాయలు,మ్యాన్‌ఆఫ్‌దిమ్యాచ్‌కు పత్తూరు సుబ్రమణ్యం బహుమతులను ఆందజేస్తున్నరు. ఈకార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి,ప్రముఖ కాంట్రాక్టర్ సిద్దవటం మార్కెట్ కమిటివైస్ చైర్మన్ ముమ్మడి శ్రీధర్‌రెడ్డి,వైకాపా నాయకులు కూండ్ల ఒబుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, సాలాబాద్ సర్పంచ్ ప్రతినిది ఆబ్బులు తదితరులుపాల్గోన్నారు.

ఆశాజనకంగా వరి ధాన్యం దిగుబడులు

దువ్వూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:

మండల పరిధిలో కేసీ కాల్వ ఆయకట్టు పరిధిలో సాగు చేసిన వరి ధాన్యం దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని జేడీఏ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దజొన్నవరం గ్రామంలో నిర్దేశించిన 2 సర్వే నెంబర్లలో పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. 2 చోట్ల 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో వరి ధాన్య

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

కమలాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

కమలాపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని బుధవారం డీసీహెచ్ఎస్ హిమాదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ల వివరాలతో పాటు పలు రికార్డులను, కోవిడ్ ఐసోలేషన్ వార్డును పరిశీలించారు. ఐసోలేషన్ వార్డును పరిశీలించి కోవిడ్ 4వ వేవ్‌లో ఒకవేళ ఎమర్జెన్సీ వచ్చినా ఇక్కడే ఐసోలేషన్ వార్డులో వైద్యం ఇవ్వాలని అవసరమైతే తప్ప బయటికి రెఫర్ చేయరాదని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్లు శేఖర్, హతియా, ఉమా మహేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ హరినాథ్, స్టాఫ్‌నర్స్ సుబ్బమ్మ పాల్గొన్నారు.

సమస్యలు అధికారులు వెంటనే పరిష్కరించాలి

మండలమీట్‌లో మండల అధ్యక్షురాలు సోమేపల్లి సీతమ్మ

గుర్రంకొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త

మండలమీట్‌లోని సమస్యలు ప్రతి అధికారి ఆయాశాఖల సమస్యలను వెంటనే పరిష్కారించాలని మండల అధ్యక్షురాలు సోమేపల్లి సీతమ్మ అధికారుల్ని ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. జగనన్న కాలనీలో ఆరు ఇళ్ళకు దారి సమస్య వుందని అక్కడ ఇళ్ళు నిర్మించడానికి ఇబ్బందిగా వుందని ఎంపిటిసి ఖధీర్ తాశిల్ధార్ దృష్టికి తీసుకెళ్ళగా, పాఠశాలలోని విద్యార్థులు ఉదయం, సాయంత్రం పాఠశాలకు రావాలన్నా, ఇళ్ళకు వెళ్ళాలన్నా బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నారని అందుకు రెండు ప్రత్యేక బస్సులు వేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్‌లు, తహశీల్ధార్ ఖజాబి, మండల ఆర్‌బికె అధ్యక్షులు జయచంద్రారెడ్డి, సింగిల్‌వెండ్ అధ్యక్షులు వెంకట శివారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రవినాయక్, సర్పంచ్ మస్తాన్ రెడ్డి, ఎఇ లాల్‌స్వామి, కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్లెక్సీల తొలగింపుపై టిడిపి నాయకులు నిరసన

మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

పట్టణంలోని తెలుగుదేశంపార్టీకి చెందిన ప్లెక్సీల తొలగింపుపై ఆ పార్టీ నాయకులు బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా టిడిపి నియోజకవర్గ నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ. మస్తాన్ మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి టిడిపి ప్లెక్సీలు మాత్రమే తొలగించారన్నారు. అధికార పార్టీకి చెందిన ప్లెక్సీలు యదావిధిగా పట్టణంలో దర్శనమిస్తున్నాయన్నారు. అధికారులు ఏకపక్ష దోరణి మానుకోవాలని హితువు పలికారు. వైకాపా ప్లెక్సీలు తొలగించకపోతే టిడిపి ప్లెక్సీలు మళ్ళీ ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సిమెంటు రమణ, టేకుల పాళ్ళంస్వామి, యుగంధర్ నాయుడు, ఖాదర్‌బాషా, రసూల్‌బాషా పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ ఉత్సవాలు

మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ 137వ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో పార్టీ ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, ఏపిసిసి కోఆర్డినేటర్ షాజహాన్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకమునుపే కాంగ్రెస్ పార్టీ స్థాపించ బడిందన్నారు. దేశ భవిష్యత్తుకు పునాదులు వేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్, ఏపిసిసి మెంబర్ షంషీర్, కోఆర్డినేటర్లు నాగూరువల్లి, వేమయ్య, నాయకులు గిరీష్‌కుమార్, ఇంతియాజ్, నజీర్, యూనస్, శంకర్‌నాయుడు, శ్రీనివాసులు, మల్లికార్జున, నూర్‌బాషా పాల్గొన్నారు.

కురబలకు వైకాపాలోనే ప్రాధాన్యత

మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

కురబలకు వైకాపా ప్రభుత్వంలోనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. బుధవారం కురబ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో తనను మళ్ళీరెండవ పర్యాయం రాష్ట్ర కురబసంఘం అధ్యక్షులుగా ఎన్నుకొన్నారన్నారు. రాష్ట్రంలో కురబల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానన్నారు.కురబలకు రిజర్వేషన్లకు కూడా కృషి చేస్తానన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన రాష్ట్ర సదస్సు విజయ వంతంపై ఆయన కురబలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్, కప్పల రాజన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

అనాథలను ఆదుకోవడంలో అల్‌మదత్ ఫౌండేషన్ ఫస్ట్ : ఎస్ఐ

పెద్దమండ్యం డిసెంబర్ 28 ప్రభాతవార్త

అనాథలను ఆదుకోవడంలో అల్‌మదత్ ఫౌండేషన్ ముందుంటుందని ఎస్ఐ వెంకటేష్ అన్నారు. మండలంలోని వడ్డిపల్లెకు చెందిన నల్లేరు రేణుకా, ప్రసాద్‌కు చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథలుగా మిగిలారు. వారికి ఇల్లు కట్టుకోడానికి, గుడ్డలు, తినడానికి తిండికిలేక ఇబ్బందులు పడుతున్న వేళ వారికి సహృదయులు అల్‌మదత్‌ఫైండేషన్ సభ్యులు సహకారంతో లక్ష రూపాయలు వెచ్చించి ఇంటి నిర్మాణం చేసి ఇచ్చారు. ఏపి మోడల్‌స్కూల్ ఆధ్యాపకులు రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు. అనంతరం బువారం ఎస్ఐ వెంకటేష , అధ్యాపకులు హరి కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో అల్‌మదత్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాభి వృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

కమలాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందని నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించేలా వృత్తి నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కల్పించేలా ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టిందని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో 2వ దశలో భాగంగా శిక్షణ ఉపాధి కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న అభ్య ర్థుల ఎంపిక, అనంతరం శిక్షణ కార్యక్రమం మొదలవుతుందన్నారు. శిక్షణకు కమలాపురం పాలిటెక్నిక్ కళాశాల రాష్ట్ర స్థాయి అధికారుల బృందం ఇటీ వల జిల్లాలో పర్యటించి కమలా పురం పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. రవి గుజ్జుల (ఏపీఎస్ఎస్‌డీసీ, సీజీఎం టెక్నికల్) మాట్లాడుతూ నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు కమలాపురం పాలిటెక్నిక్ కళాశాలను ఎంపిక చేసినట్లు తెలి పారు. శిక్షణ కాలం 2 నుంచి 3 నెలలు. 18 నుంచి 28 ఏళ్లలోపు వయో పరిమితిఅన్నారు. మరిన్ని వివరాలకు 8886777023, 9912115622 నంబర్లను సంప్రదించాలన్నారు.

స్మార్ట్ సిటీ ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

జమ్మలమడుగు, డిసెంబరు 27, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల మున్సిపల్ బిల్డింగ్‌లో అనుమల రాజేంద్రప్రసాద్ అనే యువకుడు బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి నూతనంగా స్మార్ట్ సిటీ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణం, పరిసర ప్రాంతాల్లోని ప్రజలు, యువకులు, కుటుంబ సమేతం గా వచ్చి స్మార్ట్ సిటీ రెస్టారెంట్‌లోని అన్ని రకాల ఐటమ్స్ నాణ్యత ఉండేలా రుచికరంగా ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి మలికిరెడ్డి హనుమంతరెడ్డి, వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పబ్లిక్ యూరినల్స్ ఏర్పాటు చేయాలని వినతి

జమ్మలమడుగు, డిసెంబరు 27, ప్రభాతవార్త:

జమ్మలమడుగులోని పాత బస్టాండు వద్ద ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి విగ్రహం ఏరియాలో అధికారులు పబ్లిక్ యూరినల్స్ ఏర్పాటు చేయాలని సీపీఎం జమ్మల మడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ తెలిపారు. బుధవారం జమ్మల మడుగులోని మున్సిపల్ కార్యాలయంలోని అధికారికి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ ఆటో స్టాండ్ వద్ద నిత్యం ప్రజలు ప్రయాణం చేస్తూ ఉన్నారని కానీ అవగాహన లేని వ్యక్తులు ఆటో స్టాండ్ వెనక యూరిన్ పోయడం పట్టణంలోని టీ, పండ్ల వ్యాపారస్థులు చెత్త వేయడం జరుగుతోందని అధికారులు ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అధికారులు బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు ఆదాం, నరేంద్ర అబ్రహీం, దివాకర్, మోష పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

కడప కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:

పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలనే ఆలోచనతోనే ట్యాబ్‌లను జగన్ ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందని 20వ డివిజన్ కార్పొరేటర్ వై.మాధవి, డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీరంజన్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం కడప హౌసింగ్ బోర్డు కాలనీలోని గాంధీనగర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో జగన్ ప్రభుత్వంలో డిజిటల్ ట్యాబ్‌లు పంపిణీ జరుగుతోందన్నారు.కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవిజయ దుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు

కడప కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:

శ్రీవిజయ దుర్గా దేవి ఆలయంలో బుధవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూజలు నిర్వహించారు. హైదరాబాదులో చికిత్స పొందుతున్న కడప నగర మేయర్ కొత్తమద్ది సురేష్‌బాబు త్వరగా కోలుకోవాలని శ్రీవిజయ దుర్గాదేవి అమ్మవారికి 101 టెంకాయలు కొట్టినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు బత్తల లింగమూర్తి, గోవిందు నాగరాజు, డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్, గురుస్వామి, కళ సుధాకర్, మోతుకూరి సుబ్బరాయుడు, సీఆర్ఐ సునీల్ జయంత్, త్రివిక్రం, నారాయణమ్మ, పస్తం అంజి, శ్రీనివాసులు, రమణ పాల్గొన్నారు.

సామాజిక పెన్షన్లపై ప్రతిపక్షాలవి అనవసర రాద్ధాంతం

కడప కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:

అర్హులకు పింఛన్లు తొలగించే ఉద్దేశం వైసీపీ ప్రభుత్వానికి ఏమాత్రం లేదు. నోటీసులు ఇచ్చినంత మాత్రాన పెన్షన్లు రద్దు కావు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి పెన్షన్ దారులకు అభయం ఇచ్చారు. బుధవారం కడప కార్పొరేషన్‌లోని తన ఛాంబర్‌లో విలేకరులతో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, కార్పొరేటర్ సూర్యనారాయణ, 20వ డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీరంజన్‌రెడ్డిలు మాట్లాడారు. సామాజిక పెన్షన్లపై ప్రతిపక్షాలు అనవసర ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. నోటీసులు ఇచ్చినంత మాత్రాన పెన్షన్లు రద్దు కావన్నారు. వచ్చే ఏడాది నూతన పెన్షన్లను ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత టీడీపీ పాలన కన్నా జగన్ ప్రభుత్వం రెండు రెట్లు పింఛన్లు అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పసుపులేటి మనోజ్‌కుమార్, సర్పంచ్ గాంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రం

కమలాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

కమలాపురం మండలంలో శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలోని శ్రీ మహాలక్ష్మీ శ్రీమోక్ష నారాయణ స్వామి, శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రపంచంలో ఎక్కడా లేని నిత్య కల్యాణ దేవతామూర్తులు గల ఏకైక క్షేత్రంలో వచ్చే ఏడాది జనవరి 2న ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనం ఉద యం 10 గంటలకు శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతం, సాయం త్రం 5.30 గంటలకు గరుడవాహన సేవలు నిర్వహించనున్నట్లు వేదపం డితులు ఆలయ అర్చకులు జగదీష్ శర్మ తెలిపారు.

అనాథ వృద్ధులకు సరుకులు, పండ్లు పంపిణీ

జమ్మలమడుగు, డిసెంబరు 27, ప్రభాతవార్త:

జయశాలి చారిటబుల్ ట్రస్ట్ ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ కడప జిల్లా ఉమెన్స్ కమిటీ వారు సీబీటీ క్రైస్ట్ చర్చ్ జమ్మలమడుగు వారి ఆధ్వర్యంలో జమ్మలమడుగు స్థానిక గాయత్రి అనాథ వృద్ధాశ్రమం వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఐడీసీ స్టేట్ డైరెక్టర్ సాత్రి మార్పుల్ శీను పాల్గొని జయశాలి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా నిర్వహించుటకు స్ఫూర్తినిచ్చిన జపీడీ సుందర్‌రావును కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక సీబీటీ క్రైస్ట్ చర్చ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్ర, ఏఐటీసీసీ కడప జిల్లా ఉమెన్స్ కమిటీ అధ్యక్షురాలు, విజయలక్ష్మి, సభ్యులు సంజమ్మ, రమ్య కృష్ణ, సుమతి, కావేరి, సుదారాణి, ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడును కలిసిన జగన్‌రాజు

రాజంపేట అర్బన్, డిసెంబరు 28 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడును బుధవారం విజయవాడలో ఆయన నివాసంలో రాజంపేట తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు కలిశారు. పార్టీ అధ్యక్షున్ని దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడుకు రాజంపేట నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను తెలిపినట్లు సమాచారం. ఇదేమిఖర్మ కార్యక్రమంపై అడిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను, తాను చేపట్టిన కార్యక్రమాలను జగన్‌మోహన్‌రాజు అచ్చెన్నాయుడుకు వివరించినట్లు తెలిసింది. నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు పనిచేయాలని పార్టీ అధ్యక్షుడు సూచించినట్లు తెలుస్తోంది.

మేయర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు

కడప ఏడురోడ్లు, డిసెంబరు 28, ప్రభాతవార్త:

స్థానిక మోచంపేటలో వెలసిన హజరత్ రహీబ్‌షా వలీ దర్గాలో జేకే (జనం కోసం) యూత్ వెల్ఫేర్ సొసైటీ, ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో ఉన్న మేయర్ సురేష్‌బాబు త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలతో ఎంతో సఖ్యత కలిగిన మేయర్ అనారోగ్యానికి గురి కావడం బాధాకరమన్నారు. అందరికీ మంచి చేసే వారికి దేవుడు తప్పకుండా ఆయురారోగ్యాలు ప్రసాదిస్తాడన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు గోరుగోల్డ్ సలీం, రఫీ, కిరణ్ పాల్గొన్నారు.

ఎక్కడ పడితే అక్కడ..మద్యం బాబుల జోరు

కడప ఏడురోడ్లు, డిసెంబరు 28, ప్రభాతవార్త:

కడప నగరంలో మద్యం బాబులకు అడ్డు అదుపు లేకుండా పోతుండడంతో మితిమీరి పోతున్నారు. ఎప్పుడంటే అప్పుడు.. ఎక్కడ పడితే అక్కడ మద్యం సీసాలు గ్లాసులతో పెట్రేగి పోతున్నారు. గతంలో ఊరి శివార్లలో కనిపించే మద్యం బాబులు ఇప్పుడు జనాలు తిరిగే మార్గాల్లోనే ఎటువంటి భయం భీతి లేకుండా సేవిస్తున్నారు. అటు వైపు వెళ్లే మహిళలు వీరి చేష్టలు బిక్కుబిక్కు మంటూ భయంతో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి మద్యం రాయుళ్లు వినాయనగర్ వంతెన, రవీంద్రనగర్ వంతెనల వద్ద ఎక్కువగా దర్శనమిస్తుంటారు. పోలీసులు వీరిపై దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అవ్వా-తాతల పింఛన్లు పునరుద్ధరించాలి

కడప ఏడురోడ్లు, డిసెంబరు 28, ప్రభాతవార్త:

జీవో నెంబరు 174ను రద్దు చేసి రద్దు చేయబడిన అవ్వా, తాతల, వితంతువులు, ఒంటరి మహిళ, వికలాంగుల, సామాజిక పింఛన్లు పునరుద్ధరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ కడప నగర సమితి ఆధ్వర్యంలో కడప నగర మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద బాధితులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం బాధితులు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మా పింఛన్లు తొలగించడంతో మేము వీధిలో పడ్డామని బతకడానికి ధర్మం చేయండి బాబూ అంటూ కడప నగర వీధుల్లో బిక్షాటన చేపట్టారు.

ఆసుపత్రి పనులను వేగంగా పూర్తి చేస్తాం : ఈఈ

తంబళ్లపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు అధునీకరణ పనులను శరవేగంగా పూర్తి చేసి అప్పగిస్తామని ఏపీ ఎంఎస్ఐ డీఎల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ధనుం జయరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఆయన డీఈ కరీముల్లాతో కలిసి తంబళ్ల పల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ.4.65 కోట్లతో నిర్మాణం జరుగుతున్న అదనపు పనులను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో జరుగుతున్న పనులను నిశితంగా పరిశీలించిన ఆయన పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పనుల వేగవంతం చేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరికి భవనాలు అందుబాటులోకి రావడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, భవన నిర్మాణ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

నగరపాలక ఉన్నత పాఠశాలకు 328 ట్యాబ్‌లు

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:

కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ నందు 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్‌కు 328 ట్యాబ్‌లు కేటాయించినట్లు 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్య నారాయణరావు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సాంసంగ్ ట్యాబ్‌ను అంద జేసి బైజూస్ యాప్ ద్వారా డిజిటల్ విద్యా విధానానికి నాంది పలికిందని పేర్కొ న్నారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 26వ డివిజన్ వైసీపీ నాయకులు గరుడాద్రి, పాఠశాల ఉపాధ్యాయులు సత్తార్, దామోదర్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పేదల పెన్షన్లు తొలగించడం అన్యాయం

జమ్మలమడుగు, డిసెంబరు 27, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డికి జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి సమస్యలపై బుదవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎపేదలకు అందాల్సిన రేషన్‌కార్డులు, పింఛన్లు వివిధ కారణాలు చెప్పి తొలగించడం దారుణమన్నారు. వెయ్యి చదరపు అడుగులలో ఇల్లు ఉండకూడదు, 300 యూనిట్లు విద్యుత్తు బిల్లు రాకూడదనే కారణాలతో తొలగించిన పింఛన్లు పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జంబాపురం రమణారెడ్డి, కొండయ్యయాదవ్, రాయల్‌కిరణ్, నాగేశ్వర్‌రెడ్డి, ఖదీర్, రఫీ, నజీర్, జీకే గైబు, రామసుబ్బారెడ్డి, రాజారెడ్డి, సర్దార్, బాషా, సాయి, సోపాలరాజా, మద్దిలేటి, రామచంద్రారెడ్డి, మాబాషా, పిలీప్, చెన్నయ్య, జిలాన్, మున్నా, ఫరాజ్, లక్ష్మయ్య, సురేష్ పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

కడప వైద్య విభాగం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

డిసెంబరు 30, 31న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు నాయక్, సగిలి రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ 1970 డిసెంబరు 30న పోరాటం నినాదంతో స్వాతంత్ర్య, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలుగా ఏర్పాటై అప్పటి నుంచి ఇప్పటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ అనేక విజయాలు సాధించిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు సురేష్‌నాయక్, పవన్‌కల్యాణ్, నగర నాయకులు పండు, రాహుల్ పాల్గొన్నారు.

డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి

వాల్మీకిపురం, డిసెంబరు 28 ప్రభాతవార్తః

విద్యార్థులు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ఎస్‌ఫోర్సు మెంటు బ్యూరో సూపరింటెండెంట్ మధుసూధన్ అన్నారు. బుధవారం స్థానిక పీవీసీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటుపడి జీవితాలను కోల్పోవద్దని వాటికి దూరంగా ఉండాలని కోరారు. వాటివల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి, ఎస్సై భాగ్యలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

పిడిఎస్‌యు ప్రొద్దుటూరు నూతన కమిటీ ఎన్నిక

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త

పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పి.డి.ఎస్.యు పట్టణ అధ్యక్షుడు పండ్రేస్, పిడియస్ యు పట్టణ కార్యదర్శి రాహుల్, పి.డి.యస్.యు పట్టణ సహాయ కార్యదర్శులు దాదాపీర్, వెంకటేష్, పి.డి.యస్.యు పట్టణ ఉపాధ్యక్షులు విగ్నేష్,కాశి పి.డి.యస్.యు పట్టణ కోశాధికారి అయ్యప్ప పి.డి.యస్.యు పట్టణ కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్, విజయ్, భువనేష్, సూర్యతేజ, ప్రవీణ్, ధనుష్ పాల్గొన్నారు.

సిసిరోడ్డు, కాలువల నిర్మాణానికి భూమిపూజ

ప్రొద్దుటూరు డిసెంబర్

అభివృద్ధి పథకాలకే ప్రజలు నీరాజనాలు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 28 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలో గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువరానిదని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం పట్టణంలోని నరసరాంపేట, న్యూక్రిష్ణానగర్ ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు చూపిస్తున్న ఆదరణ అద్భుతమని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకానికి రాష్ట్ర ప్రజలు నిరాజనాలు కురిపిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని సంక్షేమ పథకాలకు రూపకర్త వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు వైసిపి సీనియర్ నాయకులు పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయితో పాటు వైసిపికి చెందిన ముఖ్య నాయకులు సుధాకర్‌రాజు, రమేష్, నాగేంద్ర, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు, విపిఆర్‌కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

టిడిపి నాయకులు

నందలూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని టిడిపి మండల అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి పసుపులేటి ప్రవీణ్‌కుమార్‌లు అన్నారు. బుధవారం తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు ఆదేశాల మేరకు ఇదేమికర్మా మన రాష్ట్రానికి చింతకాయలపల్లెలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యావసర సరకులు పెరగడంతో ప్రజలు కనీసం పండుగలు జరుపుకొనే పరిస్థితి లేదన్నారు. గతంలో చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు క్రిస్మస్ కానుక, సంక్రాతి కానుక, రంజాన్‌తోపా వంటి పథకాలు ఇచ్చి పండుగలను సంతోషంగా జరుపుకోవడానికి దోహదపడ్డారన్నారు. జగన్ అధికారంలోకి రాగానే ఆ పథకాలన్ని రద్దు చేసి నిరుపేదల కడుపు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసిసెల్ పార్లమెంటరి కార్యనిర్వహణ కార్యదర్శి చుక్కా యానాది, మదనమోహనపురం గ్రామ అధ్యక్షుడు ప్రసాద్, ఉపసర్పంచ్ పెంచలయ్య, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సర్పంచ్ గీతాల శిరీషానరసింహారెడ్డి

నందలూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త

నందలూరు మండలం నల్లతి మ్మాయపల్లె గ్రామ పంచాయతి పరి ధిలోని కొత్త తిమ్మరాచపల్లె గ్రామంలో బుధవారం ఇంటింటికి పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఫైరిత్రం, కిరోసిన్ ద్రావణం పిచికారి చేయడం జరిగిందని పంచాయతి సర్పంచ్ గీతాల శిరీషా నరసింహారెడ్డి తెలిపారు. అలాగే ప్రజలకు పారిశుద్ధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రస్తుతం ఉన్న విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటిం టికి తిరుగుతూ సచివాలయ సిబ్బందితో కలిసి ప్రచార కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి బ్రమరాంబదేవి, వైద్యసిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యత

జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే, కలెక్టర్లు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగుల కు మెరుగైన వైద్యసేవలు అందిం చాలని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా, జిల్లా కలెక్టర్ గిరీషాపిఎస్‌లు వైద్యులకు సూచించారు. బుధవారం మదనపల్లె జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్‌లు మాట్లాడుతూ మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించా లన్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వచ్చే కేసులను రెఫర్ చేయకుండా జిల్లా ఆసుపత్రిలోనే వైద్యసేవలు అందించాలన్నారు. గత సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలపై చర్చించారు. ఆసుపత్రిలో డ్రైనేజి, రూఫ్ లికేజీలు, రిపేర్లు పనులు త్వరగా ప్రారంభిచేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎక్స్‌రే మిషన్ మరమ్మత్తులకు గురికావడంతో రూ.15లక్షలతో కొత్త మిషన్ కొనుగోలుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పేదవాళ్ళు ఉంటారని, ఎమెర్జెన్సీ కేసులు వస్తే మానవత్వంతో ట్రీట్మెంట్ ఇవ్వాలన్నారు. విద్యక, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవయాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఆసుపత్రిలో అందే వైద్యసేవలపై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలన్నారు. గత సమావేశంకు సంబంధించి అజెండాతో పాటు పలు అంశాలపై ఎమ్మెల్యే కలెక్టర్‌లు సుదీర్ఘంగా సమీక్షించి దిశానిర్దేశించారు. ఈ సమావేశంలో మదనపల్లె ఆర్డీఓ మురళి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ కొండయ్య, మదనపల్లె జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆంజనేయులు, అన్నమయ్యజిల్లా డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పి.చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, చిత్తూరు డిఎంహెచ్‌ఓ కమిటీ సభ్యులు వైద్యాధికారులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రిలయన్స్ రిటైల్ ఫౌండర్స్‌డే సందర్భంగా రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగుల రక్తదాన శిబిరం

ప్రొద్దుటూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

రిలయన్స్ రిటైల్ ఫౌండర్స్ డే సందర్భంగా రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. స్టోర్ మనేజిమెంట్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంస్థలో పని చేస్తున్నందుకు సంతోషముగా ఉన్నామని వ్యవస్థ ఇలాంటి ఎన్నెన్నో కార్యక్రమాలు చెయ్యటం లో ముందుంటుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ సుదర్శన్ నాయుడు, అసిస్టెంట్ మేనేజర్ అలీ, శివ కుమార్ పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఒంటిమిట్టడి, సెప్టెంబర్25 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఒంటిమిట్టలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆద్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య ఆతిదిగా రాజంపేట కాం గ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సోమిశెట్టి మనోహర్‌బాబు విచ్చేశారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూపార్టీ ఆవిర్భాంగ సందర్భంగా పార్టీ జండాను ఆవిష్కరించినట్లు తెలిపారు. 2024లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేయాల న్నారు. ఈ కారక్రమంలోరాజంపేట పిసిసి ప్రతినిది శ్రీనాద్,నందలూరు మండల పార్టీ ఆద్యక్షుడు వెంకటేష్, మండల సెక్రటరీ సరేంద్రా,ఉపాద్యాక్షుడు ఒబులిరెడ్డి, ట్రేజరర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాతమ్మ గుడికి రూ.50వేలు విరాళం అందజేసిన సర్పంచ్ నూకా జయపాల్‌రెడ్డి

ఓబులవారిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె పంచాయతీలోని అరవపల్లె దళితవాడలో గ్రామస్థులకు మాతమ్మగుడి నిర్మాణానికి రూ.50 వేలు నూకా జయపాల్‌రెడ్డి ఎమ్మెల్యే కొరముట్ల చేతుల మీదుగా గ్రామస్థులకు అందజేశారు. ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగ్గ విష యమని సర్పంచ్‌ని ఎమ్మెల్యే ప్రశంసించారు. కష్టకాలాల్లో కూడా పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తూ మౌలిక సదుపాయాల కోసం ఎక్కడా నీటి సమస్య లేకుండా సర్పంచ్‌లు పనిచేస్తున్నారన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడు తూ సమాజంలో ఇబ్బందులు పడుతున్న పేదలకు అండగా ఉండి పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సీడీ నాగేంద్ర, వక్స్‌బోర్డు మెంబర్ సుంకేసుల రవి, గిరిబాబునాయుడు, సుబ్రమ ణ్యంరెడ్డి, సీపీఐ నాయకులు చిన్నయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి పాలనతో ప్రజలు విసిగి పోయారు

కడప వైద్య విభాగం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

నగరంలోని 22వ డివిజన్ రాజారెడ్డి వీధిలో తెదేపా వార్డు ఇన్‌ఛార్జి పుట్టుబోయిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీఎస్ అమీర్‌బాబు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, తెదేపా నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, రైతు నాయకుడు లక్ష్మిరెడ్డిలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవ లంభిస్తున్న తీరుపై ప్రజలు విసిగి వేశారని ఇలాంటి పాలన ఎప్పుడూ చూడా లన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీకి తగిన శాస్తి జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేఎపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజ సేవకులుగా పనిచేస్తున్న సాయివికాస్‌రెడ్డి

ఓబులవారిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:

సమాజ సేవే పరమావధిగా పని చేయడం మా లక్ష్యమని వైసీపీ యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి ముక్కా సాయివికాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ముక్కవారిపల్లె, తురకపల్లె గ్రామానికి చెందిన సద్దాం కుమారుడు రియాజ్ డెంగ్యూ జ్వరంతో 10 రోజులుగా బాధపడుతున్నారని అదే గ్రామానికి చెందిన గఫార్ తెలియజేయడంతో ఆయన ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించి బాలుడికి ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చు మొత్తం తామే భరిస్తామని భరోసా ఇవ్వడం ఎంతో అభినందనీయమని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అన్ని విధాలా సమాజ సేవకు ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ పాయివికాస్‌రెడ్డిని పలువురు గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, ముక్కవారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైజూస్ విధానంతో.. ముఖ్యమంత్రి విద్యావ్యవస్థకు నూతన శ్రీకారం

ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో కొరముట్ల

చిట్వేలి, డిసెంబరు 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బైజూస్ విధా నంతో విద్యా వ్యవస్థలో నూతన ఒర వడికి శ్రీకారం చుట్టారని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం మధ్యాహ్నం చిట్వేలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్ర మానికి తాను ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 'విద్యతోనే వికాసం' అను నమ్మకంతో ముఖ్యమంత్రి అమ్మఒడి, విద్యా దీవెన, విద్యా వసతి, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను అమలు చేసి పేద పిల్లలు ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదని అనూహ్య నిర్ణయాలు తీసుకుం టున్నారని అన్నారు. తదుపరి పిల్లలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణంలో పర్చువల్ రియాలిటి ల్యాబ్‌ను ప్రారంభించారు. స్థానిక వైసిపి నాయకులు ఎల్‌వి మోహన్‌రడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ వేలాది రూపాయల ఖర్చుతో 8వ తరగతి పిల్లలకు ప్రస్తుత సాంకేతికతకు దీటైన విద్యను అందించి బంగారు భవిష్యత్‌కు నాంది పలికిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, మధుసూదన్‌రాజు, ఎం.చిన్న, సర్పంచ్‌లు జి.ఈశ్వరయ్య, టి.బాబు, సుబ్రమణ్యంరెడ్డి, తహశిల్దారు మురళీకృష్ణ, ఎంపిడిఓ మోహన్, రాజ శేఖర్, సహ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

శివకుమార్ మృతి అత్యంత బాధాకరం

శివకుమార్ మృతికి నివాళులర్పిస్తున్న పంతగాని, డాల్స్ ఛైర్మన్ దివాకర్‌రెడ్డిలు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 28 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని ఎస్.ఉప్పరపల్లెకు చెందిన సిగమాల శివకుమార్ అనే యువకుడు ఆకస్మి కంగా మృతిచెందడం అత్యంత బాధాకరమని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసిం హప్రసాద్, తిరుపతికి చెందిన డాల్స్ ఛైర్మన్ దివాకర్‌రెడ్డిలు అన్నారు. నిన్నటి దినం రేణిగుంట నుండి తిరుపతికి వెళుతున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో సిగమాల శివకుమార్ మృతిచెందడంతో చాలా బాధాకరమైన విషయమని వారు ఆవేదన చెందారు. వృత్తిలో ధర్మం పాటించి నీతి నియమాలను పాటించేవారని వారు అన్నారు. ఆయన కుటుంబానికి అన్నివిధాల తోడు ఉంటామని వారు అ న్నారు. ముఖ్యంగా వారి కుటుంబానికి అన్నివిధాల చేయూతనిచ్చి ఆదుకొంటామ ని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఉప్పరపల్లె ఎగువ హరిజనవాడకు చెందిన ముఖ్య నాయకులతో పాటు దళిత నాయకులు పాల్గొని శివకుమార్‌కు ఘనంగా నివాళులర్పించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని మృతుని బంధువులు తెలిపారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి

నందలూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నందలూరు హైస్కూల్ నందు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన బైజూస్ ట్యాబ్‌లను మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నందలూరు, నాగిరెడ్డిపల్లె, నందలూరు ఉర్దూ స్కూల్, బిసి గురుకుల పాఠశాలలకు చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌ల ద్వారా రాష్ట్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు సర్పంచ్ సుభాషిని, మండల ఇన్‌ఛార్జి ఎంఇఒ జయవేలు, నాగిరెడ్డిపల్లె ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, నందలూరు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రౌఫ్‌బాషా, అశోక్‌కుమార్, చక్రపాణి, జడ్‌పిటిసి సభ్యులు గడికోట సుబ్బారెడ్డి, మండల ఎంపిటిసిలు, వైఎస్ఆర్‌సిపి నాయకులు నడివీధి సుధాకర్, హిమగిరినాథ్, మున్వర్‌బాషా, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించాలి : డా॥ ప్రశాంతి

గ్రామాలలో పర్యటిస్తున్న వైద్య సిబ్బంది.

కాశినాయన, డిసెంబరు 28 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలకు, బాలిం తలకు రక్త పరీక్షలు నిర్వహించాలని, గ్యాస్ ట్రబుల్, ఆస్మా, జ్వరం, జలు బు, షుగర్, బీపి, కడుపు నొప్పి లాంటి చిరు వ్యాధులు సోకకుండా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించాలని 104 సిబ్బందికి వైద్యాధికారి డా॥ ప్రశాంతి సూచించారు. మండల పరిధిలోని ఇటుగుళ్ళపాడు హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నందు నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 104 ద్వారా 47 మందికి వైద్యం అందించి, మందులు అందజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా వైద్యాధికారి డా॥ ప్రశాంతి మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా గర్భ నిర్ధారణ పరీక్షలు, డెంగ్యూ, మలేరియా పరీక్షలు, వాటర్ టెస్ట్, అయోడిన్ టెస్ట్, హెచ్ఐవి పరీక్షలు, టీబి, స్పుటం పరీక్షలు, ఎన్‌సిడి పరీక్షలు, హెచ్‌బి గ్రూపింగ్ పరీక్షలు, అదే విధంగా 67 రకాల మందులు అందుబాటులో ఉంచి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొ న్నారు. ప్రతి వ్యాధిగ్రస్తుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీర్ఘకాలిక జబ్బులు, ఆరోగ్యశ్రీ చికిత్సలు చేయించుకున్న వారికి వారి ఇంటి వద్దనే పరీక్షలు నిర్వహించి మందులు, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. గ్రామానికి 104 రాక ముందే సచివాలయం ఏఎన్ఎం, అబ్జర్వర్, సిహెచ్‌వో, ఆశా కార్యకర్తలు ప్రజలకు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ గురించి అవ గాహన కల్పించాలని డా॥ ప్రశాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ రాఘవరెడ్డి, సచివాలయ ఏఎన్ఎం ప్రసన్న లక్ష్మి, సువార్త, సిహెచ్‌వో రోజా, కం ప్యూటర్ ఆపరేటర్ పద్మ, 104 వాహన డ్రైవర్ రవి, ఆశా కార్యకర్తలు సరస్వతి, సంజీవమ్మ, ఇటుగుళ్ళపాడు అంబవరం, కొట్టాలపల్లి, అక్కంపేట, అమగంపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు తరగతులు

విద్యార్థులకు సందేశం ఇస్తున్న మహరాజ్.

బద్వేలు, డిసెంబరు 28 ప్రభాతవార్త :

రాచపూడి నాగభూషణం ఫంక్షన్ హాల్‌లో వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు రామకృష్ణ సేవా సమితి మరియు చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో పూజ్యశ్రీ తురియానంద సరస్వతి, మహారాష్ట్ర ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ఆవశ్యకతపై చక్కని ఉపమానాలతో కూడిన సందేశం ఇచ్చారు. మంచి, చెడు అనే రెండు వర్గాలు ఉంటాయని,చెడు సమాజాన్ని కలుషితం చేస్తుందని, చెడును అంత సులభంగా వేరు చేయలేమని, మంచి విషయాలను పెంపొందించుకున్నపుడు దానిని క్రమంగా నిర్మూరించగలమన్నారు. రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు అమరేంద్రనాథ్ రెడ్డి, రాచపూడి నాగభూషణం కళాశాల పరిపాలనాధికారి సాయి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు చక్కటి నైపుణ్య విలువలు పెంపొందించే సదుద్దేశ్యమే ఈ ప్రయత్నం అన్నారు. మహరాజ్ చెప్పిన సందేశాలను ఆచరించి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపక బృంధం, రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అవ్వ తాతలనూ మోసగించిన సీఎం జగన్

వేంపల్లె, డిసెంబరు 28, ప్రభాతవార్త :

రాష్ట్రంలో అవ్వ, తాతలనూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మోసగించారని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాసే, చెప్పే మీడియాపై తిట్లు కార్యక్రమం మొదలు పెట్టండి.. బయటకు వచ్చి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి గట్టిగా తిట్టండి అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కలెక్టర్లకు హితబోధ చేయడం శోచనీ యమని ఆయన అన్నారు. ఇవి దిగజారుడు వ్యాఖ్యలే అన్నారు. జగన్ ముఖ్య మంత్రి పదవికి అనర్హుడన్నారు. ప్రస్తుతానికి తిట్టండి అని చెప్పాడని, వచ్చే రోజుల్లో కొట్టాలని చెబుతాడేమోనని తులసిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వాలకం చూస్తోంటే త్వరలో విశాఖలో బూతుల కళాశాల ఏర్పాటు చేసి కొడాలి నానిని ప్రిన్సిపల్‌గా చేసి కలెక్టర్లకు తిట్ల దండకంలో శిక్షణ ఇచ్చేటట్లు చేస్తారా అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. అవ్వతాలకు నాడు ముద్దులు.. నేడు పింఛన్లు తొలగించి గుద్దులు అన్నట్లుంది జగన్ వ్యవహారం అన్నారు. పింఛన్లు తొలగించకుండా ప్రస్తుతం లబ్ధిపొందుతున్న వారందరికీ ఇవ్వాలని ఆయన సూచించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

వేంపల్లె, డిసెంబరు 28, ప్రభాతవార్త :

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వేంపల్లె సర్పంచి రాచనేని శ్రీనివాసులు అన్నారు. బుధవారం సర్పంచి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈవో రవిశంకర్‌రెడ్డి సూచన మేరకు పలు ప్రాంతాల్లో చెత్తకుండీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అలాగే గ్రామప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చెత్తకుండీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు కూడా అందుకు సహకరించి చెత్తకుండీలలో మాత్రమే చెత్తను వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు అల్లాబకాష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై మాట్లాడే అర్హత టీడీపీ నాయకులకు లేదు : సర్పంచ్ సులోచన

వేంపల్లె, డిసెంబరు 28, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై మాట్లాడే అర్హత టీడీపీ నాయకులకు లేదని వేంపల్లె మండలం నందిపల్లె గ్రామ సర్పంచి మారం సులోచన అన్నారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 27న టీడీపీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో నందిపల్లెలో కార్యక్రమం నిర్వహించారని, గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఆయనకు కనిపించలేదా అని ఆమె ప్రశ్నించారు. గడిచిన పంచాయతీ ఎంపీటీసీల ఎన్నికల్లో ఆయన మండలంలో ఎన్ని స్థానాల్లో గెలిచారో ఆలోచించుకుని మాట్లాడాలని తెలిపారు. పులివెందుల నుండి ఎమ్మెల్యే స్థానాన్ని టీడీపీ గెలవడం పగటికలలే అన్నారు. మీరు గ్రామంలో ఇంటింటికీ తిరిగినా అర్హత ఉండి మాకు సంక్షేమ పథకం అందలేదని ఎవరైనా అడిగారా అని ఆమె ప్రశ్నించారు.

పింఛన్లపై విపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

ప్రతి 6 నెలలకు ఒకసారి పింఛన్లపై ఆడిట్

- వైసీపీ యువ నాయకులు ఆదిత్యా రెడ్డి

బద్వేలు అర్బన్, డిసెంబరు 28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా అనతి కాలంలోనే ఇచ్చిన హామీలకు కట్టుబడి నెరవేర్చి ప్రజల ఆదరాభిమానాలు పొందారని వైఎస్సార్ సీపీ యువ నాయకులు దేవసారి ఆదిత్యా రెడ్డి అన్నారు. బుధవారం వార్త విలేకరితో వారు మాట్లాడుత